# గోపాలం పెళ్లి

-సి.జయాబాలకృష్ణ

ఉదయం పది గంటల సమయం. పూజాకార్యక్రమం ముగించుకుని, కాసేపు పేపరు చూస్తూ కూర్చుంది సావిత్రమ్మ.

"ఇదిగో సావిత్రి కాఫీ!" కాఫీగ్లాసు సావిత్రమ్మకి అందించారు నరసింహంగారు. ఆయన చేతిలోనూ కాఫీ గ్లాసు ఉంది. సోఫాలో కూర్చున్నారు కాఫీ తాగుతూ.

"ఎంత మంచి మొగుడో!... ఈ హాల్లో కనిపించకపోతే, 'ఎక్కడికి వెళ్లారా ఈ మనిషి!' అనుకుంటున్నాను" కాఫీ అందుకుంటూ అంది.

నరసింహంగారు మొదటి నుంచీ ఇంట్లో ఉన్నప్పుడు భార్యకి సహాయం చేస్తూనే ఉంటారు. తన భార్యే అన్ని పనులూ చెయ్యాలి, 'ఇంట్లో పనులు అంటే అవి ఆడవాళ్ల పనులు' అనే సిద్ధాంతాలు ఏవీ ఆయనకి లేవు. ఆ దంపతులకి ఒక్కగానొక్క కొడుకు. ఎంత ముద్దు చేసినా, గోపాలం బాగానే పెరిగాడు. ఇంజనీరింగ్ చదివాడు. బెంగుళూరులో ఓ ప్రైవేటు కంపెనీలో మంచి ఉద్యోగమే చేస్తున్నాడు.

నరసింహంగారికి కొడుకు మీద ప్రేమ. రోజూ కాకపోయినా, తరచుగా కొడుకుతో ఫోన్‌లో మాట్లాడుతున్నా, వారానికి ఒక్కసారైనా ఉత్తరం రాయాల్సిందే. గోపాలం నుంచి జవాబు రావాల్సిందే.

"నాన్నా! సెల్‌ఫోన్ కొనిస్తాను!" గోపాలం తండ్రిని చాలాసార్లు అడిగాడు 'ఈ ఉత్తరాలు బదులు, ప్రతీరోజూ సెల్‌ఫోన్‌లో మాట్లాడవచ్చు.' అని.

"వద్దురా! నాకు ఉత్తరాలే బాగుంటాయి. అయినా, ఇలా సెల్‌ఫోన్లనీ, అవీ, ఇవీ... ఫోనుల్లో మాట్లాడుకుంటే - ఇంక కార్డూ, కవర్లూ ఎలా అమ్ముడుపోతాయి, పోస్టల్ డిపార్టుమెంటు ఏమవుతుంది?" ఆయన అభిప్రాయం ప్రకటించారు.

"ఎవరికండీ ఉత్తరం?" కూర్చుని, ఉత్తరం రాస్తున్న భర్తని అడిగింది సావిత్రమ్మ.

"ఇంకెవరికి! సుపుత్రుడికి. పెళ్లికి సరేనన్నాడుగా - పిల్లని చూడటానికి రమ్మని రాస్తున్నాను నాలుగు రోజులు సెలవు పెట్టి. ఈమధ్య నా స్నేహితులకి చెప్పాను మా గోపాలానికి మంచి సంబంధం చూడమని. ఆ ఆడపిల్ల తల్లిదండ్రులేమో మన ఇంటికి వచ్చి మాట్లాడుతామంటున్నారు. సుపుత్రుడేమో... ఫోనూ చెయ్యడు, ఉత్తరమూ రాయడు. అందుకే ఘాటుగా ఉత్తరం రాశాను వాడికి. భలే కొడుకుని కన్నావులే!" అన్నారు.

"అవును...అక్కడికి నా ఒక్కదానిదే బాధ్యత అయినట్టు! అన్నీ అబ్బ బుద్ధులే. అయినా - ఏం ఫోన్ చేస్తాడు!... వారం రోజుల నుంచీ ఫోన్ పనిచెయ్యడం లేదుగా. వాడేమో సెల్‌ఫోన్ కొనిస్తాను నాన్నా అంటే - దానికీ ఒప్పుకోరు. మీరూ కొనుక్కోరు.ఏం మొగుడో...! ఒట్టి మొండి మనిషి" స్వగతంగా పైకి అన్నది.

"అదిగో... మొదలుపెట్టావూ! ఇంతకు ముందేగా... ఎంత మంచి మొగుడో అని నువ్వు అంటే విన్నట్టున్నాను."

"అప్పుడు అన్నాను. కాఫీ తాగటం అయిపోయిందిగా."

"సరే... ఏం చేస్తాంలే... నేను వెళ్లి ఈ ఉత్తరం పోస్ట్ డబ్బాలో వేసి, టెలిఫోన్ డిపార్టుమెంటుకి మళ్లీ ఒకసారి ఫోన్ చేసి, వస్తాను." అని బయలుదేరారు.

ఒంటి గంట అవుతుండగా, భోజనం ముగించారు.

ఓ అరగంట టీవీ చూసి, కాసేపు నడుం వాల్చారు.

నరసింహంగారు ఉద్యోగం నుంచి రిటైరు అవ్వలేదింకా.

ఏవో పనులు ఉన్నాయని ఆఫీసుకి నాలుగు రోజులు శలవు పెట్టారు.

***

మధ్యాన్నం టీ తాగి, టీవీ చూస్తూ కూర్చున్న నరసింహంగారికి, సావిత్రమ్మకీ కాలింగ్ బెల్ మ్రోగటంతో, అంతరాయం కలిగింది.

లేచి వెళ్లి తలుపు తీశారు నరసింహంగారు. బయట గుమ్మం ముందు నిలబడి ఉన్నారు ఇద్దరు.

'భార్యాభర్తలు అయి ఉంటారు' అనుకున్నారు ఆయన.

"నరసింహంగారి ఇల్లు ఇదేనా? ఆయన ఉన్నారా?" వచ్చిన ఆయన అడిగాడు.

"అవును. ఇదే ఇల్లు, నేనే నరసింహాన్ని" అన్నారు.

"నమస్కారం! నా పేరు సుబ్బారావు, ఈమె నా భార్య సుబ్బలక్ష్మి. మమ్మల్ని వ్యాఘ్రేశ్వరరావు గారు పంపారు" పరిచయం చేసుకున్నాడు వచ్చిన ఆయన.

అర్థమైంది నరసింహంగారికి.

ఈ సింహం ఇంటికి ఆ వ్యాఘ్రం వీళ్లని ఎందుకు పంపాడో!

గోపాలానికి పెళ్లి సంబంధం గురించి వచ్చారు అనుకున్నారు.

"రండి... లోపలకి." అన్నారు.

వచ్చి కూర్చున్నారు ఇద్దరూ.

సావిత్రమ్మని పరిచయం చేశారు నరసింహంగారు.

మంచినీళ్లు తెచ్చి ఇచ్చి తనూ కూర్చుంది.

"ఫోన్ చేసి వద్దామనుకున్నామండీ. మీ ఫోన్

నుంచి ఎటువంటి శబ్దమూ రావటం లేదు. మీ ఫోన్ సరిగ్గా పనిచేస్తున్నట్టు లేదు. ఇంక ఇవ్వాళ మంచి రోజని ఇలా వచ్చాము.''

"అవునండీ! సరిగ్గా ఏమిటి... మా ఫోన్ అసలు పనిచెయ్యటం లేదు. కంప్లైంటు ఇస్తూనే ఉన్నాను. దాని కోసం ఈ రోజు ఆఫీసుకి శెలవు కూడా పెట్టాను.ఇవ్వాళ వస్తాం, రేపు వస్తాం! అంటారు ఆ టెలిఫోన్ డిపార్ట్‌మెంటు వాళ్లు.''

"అవునండీ! వాళ్లతో పని అంటే అంతే - ఇవ్వాళ అయిపోయే పనికి పది రోజులు చేస్తారు. ఒక్కళ్లతో అయ్యే చిన్న పనికి పది మంది వస్తారు. అందరికీ దక్షిణ ఇచ్చుకోవాలి'' వచ్చిన సుబ్బారావుగారు అన్నారు.

నవ్వేశారు నరసింహంగారు,

"మీకూ ఏదో అనుభవం అయ్యే ఉంటుంది. ఎక్కడ పనిచేస్తున్నారు?'' అడిగారు.

చెప్పారు సుబ్బారావుగారు.

"ఏమోయ్ సావిత్రి! కాస్త టీ ఏమైనా?...'' అన్నారు ఆయన భార్యతో.

"అలాగే..'' లేచింది సావిత్రమ్మ.

"చూశావా! నా కొడుక్కి పెళ్లి సంబంధం వచ్చింది!'' అన్నట్టుగా, గొప్పగా చూశారు ఆవిడ వంక.

నవ్వుతూ వంట ఇంట్లోకి వెళ్లింది టీ తయారు చెయ్యటానికి.



కాలింగ్ బెల్ మ్రోగింది మళ్లీ.

తలుపు తీశారు నరసింహంగారు.

మరో ఇద్దరు నిలబడి ఉన్నారు గుమ్మం బయట.

"నరసింహంగారు ఉన్నారా?" వచ్చిన వాళ్లల్లో ఒకాయన అడిగారు.

"నేనే నరసింహాన్ని!"

"వ్యాఘ్రేశ్వరరావుగారు పంపించారండీ మమ్మల్ని" అన్నాడు వచ్చిన ఆయన.

"అలాగా!" అన్నట్టు బుర్ర ఊపారు నరసింహంగారు.

"నా పేరు పురుషోత్తం. వీడు నా తమ్ముడు భీమసేనుడు." అన్నాడు ఆయన.


"అలాగా!" అన్నట్టు చిరునవ్వు నవ్వారు నరసింహంగారు.

'పురుషోత్తంగారి గురించి తనకి తెలియదుగానీ, ఆయనతో వచ్చిన ఆయన తమ్ముడు భీమసేనుడు మాత్రం బక్కగా, బలపంలా ఉన్నాడు.



## కొత్త గెటప్

అటు తమిళంలోను ఇటు తెలుగులోనూ నటిస్తున్నా స్నేహ అంతగా బిజీగా లేదనే చెప్పాలి. నిన్నగాక మొన్న సినిమాల్లోకి వచ్చిన ముంబాయి భామలు యాభై అరవై లక్షలు అంటుంటే- స్నేహ మాత్రం ఇంకా ఇరవై దాటకపోవడం ఆశ్చర్యం కలిగించే విషయం. పరిస్థితులతో రాజీ పడాలనుకుందో ఏమో స్నేహ తన గెటప్‌లో కాస్త మార్పు తెచ్చుకుంటోం దిట. పబ్‌లు, సినిమా ఫంక్షన్లకు మరీ చీర, చుడీదార్ లాంటి సాంప్ర దాయ దుస్తుల్లో కాకుండా కాస్త హాట్‌గా కనిపించే మోడర్న్ డ్రెస్సుల్లో కనబడుతోంది.




ఈయనకి ఈ పేరు ఎందుకు పెట్టారో!' అని నవ్వు వచ్చింది నరసింహంగారికి. బయటపడకుండా జాగ్రత్త పడ్డారు.

"రండి లోపలకి." ఆహ్వానించారు.

వాళ్లు వచ్చి కూర్చున్నారు.

నరసింహంగారికి కొంత ఇబ్బందిగానే ఉన్నది. ఒక్కరు కాదు... రెండు పెళ్లి సంబంధాలు....

ఒకళ్ల తరువాత ఒకళ్లు కాదు... అందరూ ఒకేసారి వచ్చి కూర్చున్నారు. తన కొడుకూ దగ్గర లేడు.

వీళ్లతో ఎలా మాట్లాడాలి! తెలియకుండా, అనుకోకుండా వచ్చారు. ఏం మాట్లాడాలి?... ఎలా సంభాషణ మొదలుపెట్టాలి. ఎలాంటి అనుభవం లేదు. కాస్త ఇబ్బందిగా, అయోమయంగా ఉన్నది. మరొక ప్రక్క ఆనందంగానూ ఉంది.

తన కొడుక్కి పెళ్లి సంబంధాలు ఇలా వస్తున్నాయి! ఆహా!... అనిపించింది, కించిత్ గర్వంగా కూడా అనిపించింది.

వంటగదిలోకి వెళ్లారు. సావిత్రమ్మకి మరో రెండు కప్పులు టీ కలపమని చెప్పటానికి.

"ఇంకో ఇద్దరు వచ్చారు సావిత్రి! 'పెళ్లి చేస్తాను' అనుకోగానే పెళ్లి సంబంధాలు ప్రవాహంలా ఎలా వస్తున్నాయో!" గొప్పగా అన్నారు భార్యతో.

"ఆహా...! గొప్పే! మురిసిపోవడం కాదు. వచ్చిన వాళ్లకి మర్యాద చేసి, సరిగ్గా మాట్లాడి, వాళ్లకి సమాధానం చెప్పండి.. అప్పుడు చూస్తాను మీ గొప్పతనం." అన్నది సావిత్రి నవ్వుతూ టీని అన్ని కప్పుల్లో నింపుతూ.

నరసింహంగారు కొంచెం కోపంగా భార్య వంక చూసాడు.

అందరికీ టీ ఇచ్చింది సావిత్రి. అందరూ టీ తాగటం పూర్తి అయింది.

మొదట వచ్చిన సుబ్బారావుగారు తాము వచ్చిన విషయాన్ని గురించి అంటే తన కూతుర్ని గురించి వివరాలు చెప్పి, మీ అబ్బాయికి ఇవ్వాలని అనుకుంటున్నామని, అమ్మాయిని చూడటానికి 'పెళ్లిచూపులకి' రమ్మని చెబుదామని అనుకుంటూ ఉండగా ఈ పురుషోత్తంగారూ, భీముడుగారూ వచ్చారు. వీళ్లని చూస్తా ఉంటే వీళ్లు కూడా పెళ్లి సంబంధం గురించి మాట్లాడటానికే వచ్చారేమో! అని ఆలోచనలో పడ్డారు. తామేమో చాలా దూరం నుంచి వచ్చారు....! ఆలోచనలో పడ్డారు సుబ్బారావుగారు.

"వీళ్లు వెళ్లిపోతే, తాము వచ్చిన విషయం మాట్లాడవచ్చు! ఏమిటో.... ఈ సుబ్బారావు ఎంతకీ వెళ్లడు, ఏదీ తెమల్చడు... ఆయన కూడా పెళ్లి సంబంధం గురించే వచ్చాడేమో! మరెందుకు వచ్చారో...!" అనుకుంటున్నారు పురుషోత్తంగారు.

కబుర్లు మొదలుపెట్టారు.

వాళ్లు వచ్చిన విషయం గురించి మాట్లాడటం వదిలేసి దేశంలోని రాజకీయాలూ, నగరంలో జరిగే విశేషాలూ, లేని వర్షాల గురించి, ఉన్న నీటి సమస్య గురించి. మాట్లాడుకున్నారు. బస్‌స్టాపుల్లో కాకుండా, ఎక్కడో ఆగి, ప్రయాణీకుల్ని పరుగులు పెట్టించే సిటీ బస్సుల గురించి, ఆటో వాళ్లు అడిగి అర్థం లేని ఎక్కువ చార్జీల గురించి, బందుల గురించీ, కూరగాయల ధరల గురించీ, కాశ్మీరులో జరిగే హింసల గురించీ, భారతదేశం, శ్రీలంక అదే క్రికెట్‌మ్యాచ్ గురించి, మాచ్ ఫిక్సింగ్‌ల గురించీ, చిరంజీవి సినిమాల గురించీ ఒక్క విషయం ఏమిటి...! నువ్వు గింజల వంట పండించటం దగ్గర నుంచీ 'న్యూక్లియర్ బాంబుల' తయారీ వరకూ కూలంకషంగా మాట్లాడుకుంటూనే ఉన్నారు.

అసలు విషయం మాత్రం ఎవరూ మాట్లాడటం లేదు.

కాలం నడుస్తూనే ఉన్నది. నరసింహంగారికి అప్పుడే కాస్త విసుగు అనిపిస్తున్నది,

ఆ వెంటనే ఆయన అష్టమిత్రుడు వ్యాఘ్రేశ్వరరావు మీద కోపమూ

వచ్చింది.

ఒరే..! వ్యాఘ్రం! ఇప్పుడు గనుక నువ్వు నా ఎదురుగా ఉండి ఉంటే నీ చేత వంద, గట్టిగా మాట్లాడితే - రెండు వందల గుంజీలు తీయించే వాడినిరా! దెబ్బకి నీ బొజ్జ కరిగిపోయేది. 'నా కొడుక్కి పెళ్లి చేస్తాను, మంచి సంబంధం ఉంటే చూడరా వ్యాఘ్రం!' అన్న నేరానికి, ఇలా నా ఇంటి మీదికి దండెత్తిస్తావురా! అసలు.... నీకు చెప్పాను చూడు... నాది బుద్ధి తక్కువ.' నరసింహంగారు స్నేహితుడ్ని మనసులో తిట్టుకుంటూ, ఇబ్బందిగా, కష్టపడి నవ్వుతూ, సందర్భానికీ, అవసరానికీ ఒక మాట మాట్లాడుతూ ఇబ్బందికరంగా నవ్వుతూ కూర్చున్నారు.

'అయిందా....! సింహంగారి పని!' అన్నట్టుగా వేళాకోళంగా ఓ చూపు విసిరింది భర్త వంక.

కాలం గడిచిపోతున్నది.

ఎవ్వరూ కదిలేటట్లు లేరు...

ఇంక లాభం లేదని, సుబ్బారావుగారు మొదలుపెట్టారు.

"నరసింహంగారూ! మా అమ్మాయి ఉన్నదండీ! డిగ్రీ అయిపోయింది. ఉద్యోగం చేస్తున్నది. సంగీతం వచ్చు. ఇదిగో ఫోటో, మిగతా వివరాలు...అన్నీ చూసుకుని మీరు మా అమ్మాయిని చూడటానికి రండి. మీ అబ్బాయిని కూడా ఒక్కసారి పిలిపించండి..." అంటూ ముగించారు సుబ్బారావుగారు నవ్వుతూ ఆయనవంక చూసి.

ఆయన మాట్లాడిన తరువాత 'హమ్మయ్య' అని కూడా అనిపించింది.

"ఆహా..! అలాగా..." అన్నారు నరసింహంగారు కాస్త తేలిగ్గా ఊపిరిపీల్చుకుని, 'కనీసం ఒక్కరైనా. అసలు తాము వచ్చిన విషయం వివరించారు' అనుకున్నారు.

సుబ్బారావుగారు చెప్పటం పూర్తికాగానే, పురుషోత్తంగారికీ కాస్త ధైర్యం వచ్చింది.

"మేమూ... మా అమ్మాయిల పెళ్లిసంబంధాల కోసమే వచ్చామండీ! ఇవిగో... ఈ ఫోటో, బయోడేటా, మిగతా వివరాలూ మా అమ్మాయివి. ఈ ఫోటో, వివరాలూ మా తమ్ముడు.. భీముడు... అంటే వీడి కూతురివి. మా ఇద్దరి పిల్లల్లో మీకు ఎవరు నచ్చినా పరవాలేదు. కట్నాలూ, లాంఛనాలూ, .... వేటికీ లోటు చెయ్యం, మీ అబ్బాయిని పిలిపించండి. మీరు మా ఇంటికి అమ్మాయిని చూడటానికి రండి. మీరు ఎప్పుడు వచ్చేదీ మీరు ముందు తెలియజేస్తే మేమే స్వయంగా వచ్చి, మిమ్మల్ని తీసుకువెళ్తాం మా ఇంటికి. మీ కుటుంబం గురించి వ్యాఘ్రేశ్వరరావుగారు చాలా మంచి అభిప్రాయం చెప్పారు. ఆలస్యం అమృతం విషం అన్నారు కదండీ. అందుకే ఆలస్యం చేయకుండా వచ్చాము" కాస్త ధైర్యంగా, మరికాస్త వివరంగా చెప్పాడు పురుషోత్తమరావు.

కాస్త ఊపిరి పీల్చుకున్నట్టు అనిపించినా, తన ఆప్తమిత్రుడు వ్యాఘ్రేశ్వరావు పేరు వినగానే 'వాడినెత్తిన మొట్టాలి వెధవ..!' అనుకున్నారు కసిగా, కోపంగా నరసింహంగారు.

"అలాగేనండీ...! సంతోషమండీ!" అన్నారు.

నరసింహంగారి మాట పూర్తి అవుతుండగానే - కాలింగ్‌బెల్ మ్రోగింది. అది విని, నరసింహంగారు కంగారు పడ్డారు.

ఆయన గుండె కాస్త హడావిడిగా, వేగంగా కొట్టుకుంటున్నది ఆయన బుర్రలో 'సూపర్‌ఫాస్ట్' రైళ్లు పరుగులు తీస్తున్నాయి. 'మళ్లీ ఎవరు?... ఇంకొక పార్టీయా!?

ఇది కూడా ఆ వ్యాఘ్రంగాడి పనేనా?.... నా టెలిఫోన్ చచ్చిపోవటం. కాదు గానీ ఇప్పుడు... నా ఊపిరి ఆగేటట్లు ఉంది...' ఆలోచనలతో భార్య వంక చూశారు.

'కొడుకు పెళ్లా! మజాకా! గొప్పగా చెప్పారుగా! లేచి, తలుపు తియ్యండి...!' అన్నట్టు చూసింది సావిత్రి భర్త వంక.

"తప్పదుగా.." అన్నట్టు కాస్త నీరసంగా లేచారు.

వెళ్లి తలుపు తీశారు.

ఆయన ఆలోచనలకి మారుగా, ఎదురుగా గోపాలం నిలబడి ఉన్నాడు. చేతిలో సూటుకేసుతో.

ఆయన గుండె వేగం కాస్త తగ్గింది.

బుర్రలో సూపర్‌ఫాస్ట్ రైళ్లు పరుగులు మానేశాయి. గూడ్సు బండి జోరులో మెల్లగా నడిచాయి.

"ఒరే.... గోపాలం! నువ్వా! నువ్వేనా!? ఎందుకు? ఈవేళప్పుడు..? ఏమిటి...? ఆయనకి పెద్ద బరువు నెత్తిమీది నుంచి దించుకున్న భావన, ఆశ్చర్యమూ, ఆనందమూ, కంగారూ కలిగాయి.

"అదేమిటి నాన్నా? నేనే. ఎందుకు అలా ఆశ్చర్యపోతున్నారు?... ఎందుకు అంత కంగారు...? మీరు ఎలా ఉన్నారు?... అమ్మ ఎలా ఉంది..?" తండ్రి ఆశ్చ


## దోమ్డెంక కష్టజీవి

తైవాన్ నార్మల్ యూనివర్శిటీలో గత 15 సంవత్సరాలుగా బొద్దింకల మీద రీసెర్చ్ చేస్తున్న ప్రొఫెసర్ విన్‌జిన్‌టున్ 'ఈ పురుగు చాలా అసహ్యమైనదని అంతా అనుకునే అభిప్రాయం తప్పు. అది చెత్తలో బ్రతికేదే అయినా వాతావరణాన్ని పరిశుభ్రపరుచుతుందిట. ఈ భూప్రపంచంలో అంత కష్టజీవి మరొకటి లేదనీ, ఒక నెల్లాళ్లపాటు అది ఆహారం లేకుండా ఉండగలదని, చివరకు చెత్తలో పడవేసినా పోస్టల్ స్టాంప్ వెనుక ఉండే జిగురు నాకి బ్రతకగలదని, 45 నిముషాలు ఊపిరి ఆగిపోయినా బ్రతకగలదని' అన్నాడు.

## బుల్లెట్ తగిలినా మెలకువరాని నిద్ర

కేబెల్‌కౌంటీలో 37 సంవత్సరాల మైఖేల్‌లషర్ తలలోకి తుపాకీ గుండు దూసుకుపోయినా అలాగే మొద్దునిద్ర పోవడం పోలీసులకు ఆశ్చర్యం కలిగించింది. అతనో రాత్రి తన ఇంట్లో నిద్రపోతుండగా వీధిలోంచి ఎవరో తుపాకీ కాల్చారట. గోడల్ని చీల్చుకువచ్చిన గుళ్లోల్లో ఒకటి తిన్నగా వచ్చి అని తలలో దిగబడిపోయిందిట. మెలకువ వచ్చాక చూసుకుంటే కింద పారుతున్న నెత్తురు మడుగు చూసాకగానీ తనకి తుపాకీగుండు తగిలిందనే విషయం అతనికి తెలిసిరాలేదుట.

-తటవర్తి



ర్యమూ, కంగారూ అర్థం కాలేదు గోపాలానికి.

"బాగున్నాం... రా...రా.. లోపలికి" అన్నారు.

గోపాలం లోపలికి అడుగు పెట్టేసరికి, హాల్లో అందరూ కూర్చుని ఉన్నారు.

"మా అబ్బాయి, గోపాలం. ఇప్పుడే వచ్చాడు.." అక్కడ ఉన్న అందరికీ గోపాలాన్ని పరిచయం చేశారు.

సావిత్రి అనుకోకుండా వచ్చిన కొడుకుని చూసి, ఆనందపడిపోయింది. కాసేపు నిలబడి చూశాడు గోపాలం అక్కడ వాతావరణాన్ని.

అక్కడ మధ్య బల్ల మీద అమ్మాయిల ఫోటోలు, జాతకాల కాగితాలు, ఇంకా వాళ్ల అమ్మాయిల బయోడేటాలూ లాంటివి కాబోలు ఉన్నాయి.

గోపాలానికి విషయం అర్థమైంది కొద్దికొద్దిగా-


"ఉండండి నాన్నా! ఇప్పుడే వస్తాను" అని బయటకి వెళ్లాడు. అయిదు నిమిషాలు తరువాత, ఓ అందమైన అమ్మాయిని లోపలికి తీసుకువచ్చాడు.

"అమ్మా! నాన్నా! ఈ అమ్మాయి రాధ. మా ఆఫీసులోనే పనిచేస్తున్నది.



## నిర్మాతగా మల్లికా షెరావత్

బాలీవుడ్‌లో సెక్సీ స్టార్‌గా తనదైన క్రేజ్ సొంతం చేసుకున్న మల్లికా షెరావత్ ఇంగ్లీష్ సినిమాల్లోనూ నటించి అంతర్జాతీయ తారగా గుర్తింపు పొందింది. ఇప్పుడామె నిర్మాతగా కూడా మారుతోంది. బ్లూ వెల్వెట్ అనే పేరుతో చిత్రనిర్మాణ సంస్థను నెలకొల్పుతోందిట మల్లిక. దీనికి తన సోదరుడ్ని ఇన్‌చార్జ్‌గా చేసి ఆ పనులన్నీ అతన్ని చూసుకోమని బాధ్యతలప్పగించేసిందిట. ఈ సంస్థ తీసే చిత్రాల్లో చాలావరకు మల్లికయే హీరోయిన్‌గా నటించవచ్చు అంటున్నారు సినీ జనాలు. మరి ఆమె స్వయంగా నిర్మిస్తూ నటించే సినిమాలు ఇంకెంత హాట్‌గా వుంటాయెూ వేరే చెప్పనక్కర్లేదనుకుంటాను!




రాధ అమ్మా, నాన్నా ఈ ఊళ్లోనే ఉన్నారు. నాతోపాటు బెంగుళూరు నుంచి వచ్చింది... రేపు రాధ అమ్మా, నాన్నగారు మన ఇంటికి వస్తారు." విషయం తొందరగానే చెప్పాడు.

అక్కడ ఉన్న వాళ్లు అందరూ మెల్లగా ఒకరి ముఖాలు ఒకరు చూసుకుంటున్నారు.

ఇప్పుడు విషయం వాళ్లకి కొద్దిగా అర్థమవుతున్నది. ఇంక తాము అక్కడ కూచోవటం అవసరం లేదేమో అనిపించింది.

ఒకరి తరువాత ఒకరు "వెళ్లొస్తామండీ!" అంటూ బయలుదేరి వెళ్లిపోయారు.

ఇల్లు ఖాళీగా ఉంది.

సందడి తగ్గింది.

"అమ్మా, నాన్నా! నేనూ, రాధా ప్రేమించుకున్నాం. మా ఆఫీసులోనే పని చేస్తున్నది. అసలు వాళ్ల అమ్మ, నాన్నగార్లతో పాటు రాధని కూడా మీకు రేపే పరిచయం చేద్దామనుకున్నాను. బయట ఆటోలో కూర్చున్నది. మీకు నేను ఒకసారి కనిపించి, రాధని పంపేసి వద్దామనుకున్నాను. కానీ ఇంట్లో హడావిడి చూసి, రాధని పిలుచుకువచ్చాను" అన్నాడు. మాట్లాడలేదు నరసింహం గారూ, సావిత్రమ్మ.

"అమ్మా! రాధ నాన్నగారు ఒకసారి బెంగుళూరు వచ్చినప్పుడు రాధ పరిచయం చేసింది. వాళ్లు మనవాళ్లే..."

"అలాగా!... సరే...." అన్నారు నరసింహంగారు.

సావిత్రమ్మ ఏమీ మాట్లాడలేదు. చిన్నగా నవ్వింది.

"నాన్నా! ... అసలు ఎవరు నాన్నా వీళ్లు అందరూ?"

"ఏం చెప్పనురా సుపుత్రా! వీళ్లు అందరూ నీకు తప్పిపోయిన మామ గార్లు!" అన్నారు నీరసంగా.

ఆ మాట విన్నందుకు ఒకపక్క మనసులో ఆనందంగా ఉంది గోపాలానికి. పరోక్షంగా - 'రాధతో తన పెళ్లికి నాన్న ఒప్పుకున్నట్లే...' అనిపించింది.

"అమ్మో! ఇంతమందా!?" నోరు తెరిచాడు గోపాలం.

కాలింగ్ బెల్ మ్రోగింది.

"అమ్మో! మళ్లీ ఎవరు?... ఇంక నా వల్ల కాదు." చతికిలపడిపోయారు నరసింహంగారు.

చిన్నగా నవ్వుకుంటూ, గోపాలం వెళ్లి తలుపు తీశాడు.

"టెలిఫోన్ డిపార్టుమెంటు నుంచి వచ్చామండీ! మీ టెలిఫోన్ బాగోలేదని కంప్లైంటు ఇచ్చారు కదా!" అన్నాడు ఒకడు.

ముగ్గురు నిలబడి ఉన్నారు బయట.

"అవును బాబూ... అవును. రా బాబూ!" కాస్త తేలిగ్గా ఊపిరిపీల్చుకున్నారు.

"బాబూ! మహానుభావా! నువ్వు రెండు రోజులు ముందు వచ్చి, మా ఫోను బాగుచేసి ఉన్నట్లయితే - నాకు ఇవ్వాళ ఈ టెన్షనే ఉండేది కాదు కదా!"

టెలిఫోన్ ఫోన్ అబ్బాయి ఫోన్ సంగతి చూస్తూ "మాకు చాలా కంప్లైంట్లు ఉంటాయండీ!" అన్నాడు.

"అందుకే....నాన్నా! నేను చెప్పకుండా ఇదిగో నీకు ఈ సెల్‌ఫోన్ తెచ్చాను. చూడు!.." అని తండ్రి చేతికిచ్చాడు.

"మొత్తానికి తెచ్చావు!" అన్నాను చేతిలో ఉన్న ఫోన్ చూస్తూ.

"నాన్నా! రాధని ఆటో ఎక్కించి వస్తాను." అన్నాడు.

"వెళ్లొస్తానండీ!" ఇద్దరికీ చెప్పి బయలుదేరింది రాధ. ఇద్దరూ గుమ్మం దాటారు.

"సావిత్రీ! నీ సుపుత్రుడు ఏం చేశాడో చూశావా?" అన్నారు.

"ఏం చేశాడు...! స్వయంవరం ప్రకటించాడు" అన్నది సావిత్రి నవ్వుతూ.

★